# చేవ్రాలు చేయలేను!

ఎవరైన ద్వారము ఇవాళ తెరువరా?

నివారించలేను,

సవారి గుర్రము–సకిలించె నురగతో!!

ఏ వాలు కెరటమో; తెరచాప కదిలెను.

చేవ్రాలు చేయలేను!

ఎవరైన ద్వారము ఇవాళ తెరువరా?

నివారించలేను,

చివాలున లేచెను– చిరకాల శత్రువు!!

ఏ వేడి కిరణమో; ఏకాకి పక్షి అరిచెను.

చేవ్రాలు చేయలేను!

దివాంధమా! దివాంధమా!

నీపైన దీవించవే,

ఏ వాయు తెమ్మెరో; జేగంట మ్రోగెను.

వివాదమా వినోదమా?!

శవాన్ని కాను నేను!!

ఎవరైన ద్వారము ఇవాళ తెరువరా?

నివారించలేను,

ఈ వరద వేగము; సుడులతో రేగెను!!

ఏ వాడి ముల్లులో; వికసించె మొగ్గలు.

చేవ్రాలు చేయలేను!

14.11.94